క్లుప్తంగా

జీవాలకు టీకాలు వేయించాలి



ధర్పల్లి: సకాలంలో జీవాలకు నట్టల మందులు, టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు (జేడీ) జగన్నాథచారి జీవాల పెంపకందారులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు బెలియా తండాలో బుధవారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పీపీఆర్(పారుడు రోగము) టీకాలు వేశారు. కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి, మాట్లాడారు. గొర్రెలలో యాజమాన్య పద్ధతులు పాటించి, పుట్టిన పిల్లలను చనిపోకుండా చూసుకోవాలని పెంపకందారులకు సూచించారు. మండల పశు వైద్యాధికారి గంగాప్రసాద్, సిబ్బంది శివకుమార్, సర్దార్, రంజిత్, వెంకన్న పాల్గొన్నారు.

ఫీజుల పెంపు ఆలోచనను విరమించుకోవాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోగల డిగ్రీ, పీజీ పరీక్ష ఫీజుల పెంపు ఆలోచనను విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం తెలంగాణ యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట నిరసన చేపట్టారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోగల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, డిగ్రీ, పీజీ కళాశాలలకు సంబంధించి పరీక్ష రుసుములను పెంచవద్దన్నారు. రిజిస్టర్ ప్రొఫెసర్ యాదగిరి అందుబాటులో లేకపోవడంతో, వారు ఫోన్లో సంప్రదించగా పరీక్ష ఫీజులను పెంచబోమని హామీ ఇచ్చారు. నాయకులు అశూర్, అజయ్, నిఖిల్, రాజేష్, రాకేష్ పాల్గొన్నారు.

హాస్టల్ డిపాజిట్లను తగ్గించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్ డిపాజిట్లను ఒకేసారి పెంచడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతారని, వెంటనే వాటిని తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు విగ్నేష్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో తెయూ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ మహేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో ఉన్న విధంగానే హాస్టల్స్ ఫీజులు వసూలు చేయాలని డిపాజిట్ పెంపు విషయంలో పునరాలోచించాలని కోరారు. ఈ విషయాన్ని వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ ల దృష్టికి తీసుకెళతానని వార్డెన్ హామీ ఇచ్చారు. నాయకులు దినేష్, వెంకటరమణ, చరణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరంలోని కాలనీల్లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తానని నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి పేర్కొన్నారు. నగర శివారులోని బోర్గాం (పి)లోగల తన నివాసంలో బుధవారం ఆర్యనగర్ కాలనీకి చెందిన యువకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ హబ్‌ల ద్వారా యువత, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ అభివృద్ధి ప్రదాత బాజిరెడ్డి గోవర్ధన్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు ఈగ శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ నబీ, గాదారి శ్యాంసుందర్‌రెడ్డి, హరీష్‌కుమార్, కీర్తివర్ధన్‌రెడ్డి, నితిన్‌గౌడ్, విశాల్, మంగల్, లోకేష్, నిఖిల్, నర్సింహా, సాయి ఈశ్వర్, ఉదయ్, సాయిరాం, నందకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్లలో బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నగరంలో జరిగిన అభివృద్ధి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకి ఓటు వేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



బ్రాహ్మణపల్లిలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

జక్రాన్‌పల్లి: సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, ఆర్గుల్, నారాయణపేట్, లక్ష్మాపూర్, నల్లగుట్టతండా, మునిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ విమలరాజు, జెడ్పీటీసీ తనుజరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచులు లత దేవరాజ్, కైలాస్, వెంకట్, నాయకులు భోజన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

నిజామాబాద్ రూరల్/డిచ్‌పల్లి: రూరల్ మండలంలోని సారంగాపూర్ గ్రామం నుంచి 100 మంది డ్వాక్రా సంఘాల మహిళలు జిల్లా బీఆర్‌ఎస్ నాయకుడు అక్బర్ నవాజుద్దీన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన నివాసంలో వారికి గులాబి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే డిచ్‌పల్లి మండలంలోని దూస్‌గాం గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ మహిళ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ.. మరోసారి తనకు అవకాశం ఇస్తే రూరల్ సెగ్మెంట్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు మీసాల మధుకర్ రావు, పుప్పాల గీత, లక్ష్మీ, బుచ్చమ్మ, సవిత, యశోద ఉన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మహిళలు

దేశం కోసం ప్రాణాలు ఇచ్చే పార్టీ కాంగ్రెస్



ధర్మారం గ్రామంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: దేశం కోసం ప్రాణాలు ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని, ఆడిన మాట ఎప్పుడూ తప్పలేదని కాంగ్రెస్ పార్టీ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలంలోని ముత్తకుంట, లింగితండా, ధర్మారం, మల్లారం, కొత్తపేట గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణగా మార్చిందన్నారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి రూ.వేలకోట్ల అక్రమ సంపాదన చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో భూపతిరెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. నాయకులు నగేశ్‌రెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, ఎల్లయ్య, కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేదరి కులస్తులకు అండగా ఉంటా



మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: మేదరి కులస్తుల అభివృద్ధికి అండగా ఉంటామని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘంలో బుధవారం మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. బురుడుగల్లీ మేదరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేశామని, మిగిలిన తర్పలకు కూడా నిధులు మంజూరు చేస్తానన్నారు. ప్రభుత్వం బీసీ కులస్తులకు అందించిన రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని 26 మంది మేదరి కులస్తులకు అందించామన్నారు. మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం, రూ.400లకే వంటగ్యాస్‌ని అందిస్తామన్నారు. నాయకులు దర్శనం దేవేందర్, రేగొండ స్వామి, చంద్రశేఖర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, బాల్‌కిషన్, బట్టు రాఘవేందర్, అరుణ్, అక్బర్ హుస్సేన్, సీతారాం, ఎర్రం గంగధర్, పుప్పాలరవి, శివలింగం, నర్సింగ్ పాల్గొన్నారు.

అట్టహాసంగా ధన్‌పాల్ నామినేషన్ ర్యాలీ



ర్యాలీలో అభివాదం చేస్తున్న ధన్‌పాల్



డోలు వాయిస్తున్న గోండులు



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

నగరంలో బుధవారం బీజేపీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. ఈసందర్భంగా ర్యాలీలో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. మహిళల బతుకమ్మ ఆటలు, గోండుల నృత్యాలు అలరించాయి.–సుభాష్‌నగర్



బుల్లెట్‌బైక్ నడుపుతూ బీజేపీ జెండాను పట్టుకున్న మహిళలు

నూతన కార్యవర్గం..

ఇందల్వాయి కుమ్మరి సంఘం..



ఇందల్వాయి: ఇందల్వాయిలోని సాయిబాబా ఆలయంలో బుధవారం మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి, ఉపాధ్యక్షుడిగా రమేష్, కోశాధికారిగా శేఖర్ ఎన్నికయ్యారు.

అపార్ట్‌మెంట్ అసోసియేషన్..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గంగస్థాన్ ఫేజ్–2లోని ప్రొద్దుటూరి ల్యాండ్ మార్క్ (పీఎల్ఎం) అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెల అశోక్‌బాబు, కోశాధికారిగా గోపిశెట్టి ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా రవి కుమార్ ఎన్నికయ్యారు. మరో ముగ్గురిని గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు. పూర్వ కమిటీ ప్రతినిధులు రవీందర్, గంగాధర్, సభ్యులు కాశిరెడ్డి, లడ్డు శంకర్, శ్రీనివాస్ గౌడ్, మురళి, సూరన్నగారి నర్సాగౌడ్, సంపత్ రెడ్డి, సాయిలు, అందె సాయిలు, నీలకంఠం పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం..



మోపాల్: బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా కంజర్ గ్రామానికి చెందిన బున్నె నరేందర్ నియమితులయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ బుధవారం ఆయనకు నియామకపత్రం అందజేశారు. నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని సుధాకర్ తెలిపారు.

బీజేపీలో పలువురి చేరిక



డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్‌రూరల్: జక్రాన్‌పల్లి, డిచ్‌పల్లి, రూరల్ మండలాలకు చెందిన పలువురు బుధవారం బీజేపీలో చేరారు. వారికి నిజామాబాద్ రూరల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్ బీజేపీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ, రాంపూర్ గ్రామాల్లో దినేష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే నీలయ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గుండారం ఉప సర్పంచ్ శంకర్‌రెడ్డి, బాలయ్య, డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం



ఆకుల కొండూర్ గ్రామంలో తడిసిన ధాన్యం



గడ్కోల్‌లో తడిసిన వరి ధాన్యం

నిజామాబాద్‌రూరల్/సిరికొండ/ఇందల్వాయి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలతోపాటు పలు గ్రామాల్లో బుధవారం అకాల వర్షం కురిసింది. అనుకోకుండా కురిసిన వర్షానికి రైతులు అప్రమత్తమయ్యేలోపే కల్లాల్లోని ధాన్యం, తూకం వేసిన బస్తాలు, కొనుగోలు కేంద్రాలోని ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతకు వచ్చిన వరి పొలాలు నేలవాలే అవకాశం ఉందని అన్నదాతలు వాపోతున్నారు. పొలాల్లో నీరు నిలవడంతో పొలం కోయాలంటే రైతులపై ఆర్థికంగా అదనపు భారం పడనుంది. తడిసిన ధాన్యాన్ని ఎలాగైనా సహకార సంఘాలు కొనుగోలు చేయాలని అధికారులకు అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.



నల్లవెల్లిలో ఆరబోసిన ధాన్యంలో పారుతున్న వర్షపునీరు

ఆర్టీసీ సిబ్బందికి అవార్డుల ప్రదానం



ఖలీల్‌వాడి: నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ఆర్ఎం జానీరెడ్డి అవార్డులను అందజేశారు. జిల్లా కేంద్రంలోని రెండో డిపోలో ఉద్యోగులకు అవార్డులను బుధవారం ప్రదానం చేశారు. ఉత్తమ బస్టాండ్‌గా నిజామాబాద్‌కు అవార్డువచ్చింది. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టండి



డిచ్‌పల్లి: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ (డీఎస్‌పీ) రూరల్ అభ్యర్థి రావుల ప్రశాంత్‌ను గెలిపించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. పార్టీ అభ్యర్థి ప్రశాంత్‌కు ఎన్నికల్లో ఓటు వేసి, ఒక్కసారి అవకాశం ఇవ్వండని ప్రజలను కోరారు. నాయకులు సుమన్, సుభాష్, మహేష్, మహిపాల్, ప్రశాంత్, సాయిలు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,800	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	56,980	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	18	30
జిర్నిసుకాయ	50	70	గోజగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

తలసేమియా బాధితులను ఆదుకుందాం



నిజామాబాద్‌నాగారం: స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు అన్నారు. నగరంలోని రెడ్‌క్రాస్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వందల మంది తలసేమియాతో బాధపడుతున్నారన్నారు. రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వైస్ చైర్మన్ డొల్ల రాజేశ్వర్‌రెడ్డి, తోట రాజశేఖర్, రవీందర్, ఈసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: మా ఊరి పొలిమేర-2 -11.00.10.30; భగవంత్ కేసరి -1.30, 7.20; విధి(తెలుగు)-4.30
- స్క్రీన్-2: లియో(తెలుగు)- 1.40 .10.20; మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.40; ఘోస్ట్(తెలుగు)-7.30
- స్క్రీన్-3: కీడా కోలా(తెలుగు)-10.40,1.40, 4.40, 7.30, 10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: నరకాసుర(తెలుగు)-10.35; కోలా(తెలుగు)-1.35 7.40; భగవంత్ కేసరి(తెలుగు)-4.15; ఘోస్ట్(తెలుగు)-10.20
- స్క్రీన్-2: మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.15, 7.30,10.20 -లియో(తెలుగు)-4.05
- స్క్రీన్-3: మా ఊరి పొలిమేర-2 -10.30; విధి(తెలుగు)-1.20; టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.45; కృష్ణ ఘట్టం(తెలుగు)-7.10
- స్క్రీన్-4: శంకర్ దాదా ఎంబీబీఎస్ -9.40; ఘోస్ట్(తెలుగు)-1.15; నరకాసుర(తెలుగు)-4.10; లియో(తెలుగు)-7.10; భగవంత్ కేసరి(తెలుగు)-10.35

దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	కీడా కోలా(తెలుగు)

సంక్షిప్తం

ప్రధానికి స్వాగతం పలికిన స్వామి యాదవ్



సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభకు ప్రధాని మోదీ విచ్చేశారు. ఈసందర్భంగా ప్రధానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్ స్వాగతం పలికారు.

వివేకానంద సేవా బృందానికి అభినందన

నిజామాబాద్ రూరల్: మండలంలోని కాలూర్ గ్రామంలో బుధవారం చాత్తద శ్రీ వైష్ణవ సంఘం (సీఎస్ వీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవ కుమార్, సంఘ సభ్యులు పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న వివేకానంద సేవా బృందాన్ని వారు అభినందించారు. సంతోష్, శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్, నారాయణస్వామి, చక్రపాణి, వెంకట్రాములు, నర్సింలు, లింబాద్రి పాల్గొన్నారు.

ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించిన వైద్యులకు సన్మానం



సుభాష్‌నగర్: నగరానికి చెందిన వైద్యులు చంద్రశేఖర్‌రెడ్డి, అరవిందరెడ్డి, కిషోర్‌రెడ్డి ఇటీవల ఎవరెస్ట్ శిఖరం 5363 మీటర్ల ఎత్తులో ఉండే బేస్ క్యాంప్‌ను అధిరోహించారు. ఈసందర్భంగా బుధవారం నగరంలో వైద్యులను మంచాల శంకరయ్యగుప్తా చారిటబుల్ ట్రస్ట్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్, సభ్యులు డాక్టర్ వెంకటరమణ, ప్రసాద్, నరేందర్, సంతోష్, వీరేష్, అశోక్, గంగారెడ్డి, సురేందర్, రంగన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ధర్పల్లి: మండల కేంద్రంలోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి ఆసరాగా రూ.5వేల నగదుతో పాటు బియ్యం, వంట సామగ్రిని బుధవారం రైతుబంధు సమితి జిల్లా సభ్యులు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి అందజేశారు.

గన్నారంలో బీఎస్‌పీ అభ్యర్థి ప్రచారం

ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామంలో బుధవారం బీఎస్‌పీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి మఠం శేఖర్ ప్రచారం నిర్వహించారు. ఈసారి తెలంగాణలో బీఎస్‌పీకి అధికారం ఇవ్వాలని కోరారు.

ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో యూత్‌కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్‌యూఐ నేతలు బుధవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.

అమరవీరుల సంస్మరణ సభ

ఖలీల్‌వాడి: నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.